సూర్య
నేటి దినపత్రిక
17 వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 08 మే 2024 | పేజీలు 8

తెలుగుదేశం పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి


## వైసిపి అరాచక పాలనకు
# చరమగీతం పాడుదాం

### ఎన్నికల ప్రచారంలో నందమూరి బాలకృష్ణ



హిందూపురం మేజర్ న్యూస్: వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుదామని తెలుగుదేశం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వెల్లడి. హిందూపురం నియోజకవర్గం ఉమ్మడి కూటమి అభ్యర్థి నందమూరి బాలకృష్ణ మంగళవారం నాడు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఆయన ప్రచారంలో భాగంగా ప్రతివాడులలోనూ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలుకుతూ గజమానులతో సత్కరించారు

04



శానిటరీ ఇన్స్పెక్టర్ రూమును ఓపిగా మార్చారు

# ఇదేమి విడ్డూరం..!

తీవ్ర ఇబ్బందుల్లో ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు

అధికారుల ఇష్టారాజ్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అంతా విడ్డూరమే.... అధికారుల సొంత నిర్ణయాలతో సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. వారి కష్టాలు పట్టని అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించుకుంటూ వాటిని అనుసరించాల్సిందే అంటూ కర్ర పెత్తనం చెలాయిస్తున్నారు. చేసేదిలేక తీవ్ర నిరాశలో వారు తమ విధులను నిర్వహించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

n అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

గతంలో ఓ అధికారి వారిని చులకన చేసే మాట్లాడిన వైనం మరువకముందే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న ఉన్నతాధికారులు సానిటరీ ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలకు కేటాయించిన రూమును పీడియాట్రిక్ సర్జన్ ఓపిక మార్చేశారు. ఎందుకిలా మార్చారు అర్థం కాని పరిస్థితి. కేవలం వారానికి రెండు రోజులు మాత్రమే నిర్వహించే ఓపి కోసం వారి నుంచి బలవంతంగా లాక్కొని రూమును తీసుకున్నారని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. పీడియాట్రిక్ ఓపిలో మూడు రూములు ఉండగా వాటిని వినియోగించుకోకుండా సానిటరీ ఇన్స్పెక్టర్ కు సంబంధించిన రూమును లాక్కోవడం ఏంటని వారు వాపోతున్నారు. తమకు ప్రత్యేకంగా రూమును ఏర్పాటు చేసి ఇతర వసతులను కూడా కల్పించాల్సిన అధికారులు

04



ఎమ్మెల్యేగా, మంత్రిగా విశాలమైన అనుభవం, అందరినీ కలుపుకొని పోయే తత్వమే అనంతపురం పార్లమెంటు వైసిపి అభ్యర్థి మాల గుండ్ల శంకర నారాయణను విజయం వైపు మళ్లీ ఓటర్లు నడిపిస్తున్నారని గ్రామ గ్రామాల్లో ఏ నోట చూసినా ఇదే మాట వినపడుతుంది.

n అనంతపురం, మేజర్ న్యూస్

# గెలుపు దిశగా శంకరనారాయణ?

### అన్ని వర్గాల మద్దతుతో దూకుడుగా ప్రచారం

### అన్ని నియోజకవర్గాల అభ్యర్థులతో కలిసి ప్రజలను ఆప్యాయ పలకరింపులు

**రాజకీయ నేపథ్యం**

శాంత స్వభావుడనే పరిజ్ఞానంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ఈ శంకరుడు రానున్న కాలానికి పార్లమెంటు సభ్యుడు అని ప్రతి ఒక్కరూ కొనియాడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వైకాపా అధ్యక్షుడిగా సాధారణ కౌన్సిలర్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా అటు నుంచి రాష్ట్ర మంత్రిగా తన రాజకీయ



04

అడుగులను అత్యంత కీలకంగా మునుముందుకు సాగి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా కీర్తిని సంపాదించుకున్నారు. ఏకంగా ఎమ్మెల్యే స్థాయి నుంచి ఎంపీగా ఎదిగారు. అనంతపురం పార్లమెంటు పరిధిలో ఉన్న ఎనిమిది నియోజకవర్గాల స్థాయిలో అందరు ఎమ్మెల్యే అభ్యర్థులను కలుపుకుంటూ ఆయన ముందుకు దూసుకెళ్తున్నారు. చిన్న కార్యకర్త పిలిచినా పలికే స్వభావుడు కావడంతో రాజకీయ చతురతలో వారి సూచనలను పాటిస్తూ ప్రతి గ్రామం, ప్రతి వార్డు తిరిగి విజయ అంచున తన పేరును లిఖించుకున్నాడు.



## గ్రామాల అభివృద్ధి కోసం
# సైకిల్ గుర్తుకే మన ఓటు

n తాడిపత్రి మేజర్ న్యూస్:

గ్రామాల అభివృద్ధి కోసం మన బాబు రావాలి అని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి పెద్దపప్పూరు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో మంగళవారం ప్రజా సంక్రమ యాత్ర తో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరదాయ పల్లి, అమ్మల దీన్నే, ధర్మాపురం గ్రామాలలో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి చేయడంలో పూర్తి విఫలమైందన్నారు. గ్రామ అభివృద్ధి జరగాలన్న, ప్రజా సమస్య పరిష్కారం కావాలన్నా మన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందే విధంగా చంద్రన్న మేనిఫెస్టో ప్రవేశ

04



## మాది విశ్వసనీయత..
# వారిది వెన్నుపోటు

### ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

### ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

n కదిరి, మేజర్ న్యూస్ :

ఇచ్చిన మాటకు కట్టు బడి కరోనా లాంటి కష్ట కాలంలో కూడా ఇబ్బం దులెన్ని ఎదురైనా రాష్ట్ర ప్రజల అవస రాలు తీర్చిన విశ్వసనీత కలిగిన సీఎం జగనన్నకు, అధికారం కోసం అడ్డదారులు తొక్కడం, వెన్ను పోటుకు సైతం వెన కాడని చంద్రబాబుకు మధ్య వ్యత్యాసం గమనించి ఎన్నికల్లో మంచి వ్యక్తిని ఎన్ను కోవాలని ఓటర్లకు కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిఎస్ మక్బూ ల్ అహ్మద్ కోరారు. మంగళవారం కదిరి పట్టణంలోని పలు వార్డులలో నిర్వహిం చిన ఎన్నికల ప్రచారం లో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భం గా ఓటర్లతో ముచ్చ టిస్తూ సీ.ఎం జగనన్న మానస పుత్రికైన వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని చెప్పే దమ్ము

మిగతా 2లో

## మీ లోని ఉత్సాహం
# చూస్తుంటే

### సత్యకుమార్ యాదవ్ గెలుపు ఖాయమైనట్లే

• మీ నమ్మకానికి రెట్టింపు అభివృద్ధి చేయడం ఖాయం



• ప్రచారంలో సినీ నటుడు సాయికుమార్

n ధర్మవరం మేజర్ న్యూస్

తన మిత్రుడు, పలు భాషా కోవిదులు, నరేంద్ర మోడీ, అమిత్ షా లకు అత్యంత సన్నిహితడైన సత్య కుమార్ యాదవ్ పై మీరు కురిపిస్తున్న ఆదరాభిమానాలు చూస్తుంటే భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ప్రముఖ సినీ నటుడు సాయికుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో మరియు ప్రధాన రహదారులలో రోడ్స్ నిర్వహించారు. పలు కాలనీలో అభిమానులతో కలిసి పాదయాత్రగా నడిచారు. సాయికుమార్ ను చూడడానికి భారీ ఎత్తున అభిమానులు తరలివచ్చారు. సత్తి కుమార్ యాదవ్ విజయం కోసం అటు ఎండిఏ పెద్దలు ఇటు సినీ ప్రముఖులు కూడా

మిగతా 2లో

## ఐదవ రోడ్డులో జనసేన జయరామిరెడ్డి ప్రచారం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అంబిక లక్ష్మీనారాయణ లను గెలిపించాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఐదవ రోడ్లో ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి జయరాం రెడ్డి టీడీపీ జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

## నవయుగ కాలనీకి ట్యాంకర్లతో నీరు సరఫరా



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం వారి ఆధ్వర్యంలో నవయుగ కాలనీకి ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి తాగునీటి ట్యాంకర్లతో నీటిని అందించారు. కాలనీలో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి ఒకరోజు తనవంతు బాధ్యతగా నీరు అందించాలని ఆలోచించారు. మంగళవారం నాలుగు ట్యాంకర్లతో కాలనీకి తాగునీటిని అందించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం హుబ్లీ ఎయిర్పోర్ట్ ఆర్. శ్రీనివాస్ సహకరించారన్నారు. నవయుగ కాలనీ ప్రజలు తమ కాలనీకి నీటిని అందించినందుకు నిర్మలమురళికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కవిన్ ఆదిత్య, పెద్దమ్మ గుడి అర్చకులు రాజు, నాగమణి అమ్మ, లక్ష్మి, రజియాబాను, ముంతాజ్, లక్ష్మీనారాయ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 23 సీనియర్ క్రికెట్ సెలక్షన్స్ 12 కు వాయిదా

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంత క్రీడా గ్రామం వేదికగా ఆర్డిటి క్రికెట్ మైదానంలో బుధవారం జరగాల్సిన అండర్ 23 సీనియర్ క్రికెట్ జట్ల ఎంపికను వాయిదా వేసినట్లు ఏడిసిఏ కార్యదర్శి మధు ఆచారి తెలిపారు. ఈనెల 12వ తేదీన సెలక్షన్స్ నిర్వహిస్తామని ఈ విషయాన్ని క్రీడాకారులు గమనించాలని ఆయన సూచించారు.

## బైకుల దొంగతనం కేసులో ఐదుగురు దొంగలకు 6 నెలల జైలు శిక్ష

### ఈమేరకు ఏ జి ఎఫ్ సి ఎం అనంతపురం కోర్టు జడ్జి తీర్పు వెలువరింపు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బైకుల దొంగతనాలకు సంబంధించి గతంలో పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ ఐదుగురు నిందితులకు ఈరోజు 6 నెలల జైలు శిక్ష పడింది. చెరో ఆరు నెలల జైలు శిక్ష పడిన నిందితులు వివరాలు ఇలా. జి.అశోక్, అనంతపురం, ఆస్లామ్ భాషా, నారాయణపురం పంచాయితీ, జయారాములు, కళ్యాణదుర్గం పట్టణం, తలారి బాలు, కళ్యాణదుర్గం పట్టణం, కె.సురేష్ , గరుడాపురం. ఈ ఐదుగురు నిందితులపై నేరం కోర్టులో రుజువు కావడంతో అనంతపురం ఏ జె ఎఫ్ సి ఎం కోర్టు జడ్జి ఇ.ప్రతిభ ఐదుగురికి 6 నెలల జైలు శిక్ష విధించారు. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుచరిత వాదించారు. కోర్టు పోలీస్ సిబ్బంది సాలప్ప, కుమార్ లను మరియు టూటౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అభినందించారు.

## మీ లోని ఉత్సాహం చూస్తుంటే

▸▸ మొదటి పేజీ తరువాయి

ధర్మవరం వస్తుండడంతో ధర్మవరంలో ఎన్ డి ఏ భాగస్వామపక్షాలైన టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఫుల్ జోష్ మీద ఉన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా సత్యకుమారి యాదవ్ కమలం గుర్తుకి, హిందూపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ అభిమానులతో ఫోటోలు దిగుతూ తమ ప్రచారాన్ని ముందుకు కొనసాగించారు. ఈ సందర్భంగా సినీ నటుడుసాయికుమార్ మాట్లాడుతూ ధర్మవరం అంటే తనకెంతో ఇష్టమన్నారు. ఇటువంటి ప్రాంతంలో తాను పర్యటించడం అందులోనూ తన స్నేహితుని గెలుపు కోసం ఇక్కడికి రావడం తనకు ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. సత్య కుమార్ యాదవ్ అభివృద్ధికి పెట్టింది పేరు అన్నారు. ధర్మవరం అభివృద్ధికి కేరాఫ్ గా నిలిచే వ్యక్తులలో సత్య కుమార్ ముందుంటారన్నారు. ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేస్తున్న ఆగడాలు ఆకృత్యాలను నిరోధించి ధర్మవరం నియోజకవర్గం శాంతియుత వాతావరణంలో తీసుకురావాలంటే సత్య కుమార్ యాదవ్ తోనే సాధ్యమన్నారు. ఇక్కడ చేనేతలు ఎవరి జోలికి వెళ్లే మనస్తత్వం కాదన్నారు. చేనేత వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత వ్యవస్థకు పూర్వవైవం తీసుకురావాలంటే ఎన్ డి ఏ ప్రభుత్వం రావడంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ దలవాయి కుల్లాయప్ప, అరిగెల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సుబ్బరాజు మంగళవారం పరిశీలించడం జరిగింది. మండల పరిధిలోని, బెలుగుప్ప, తగ్గు పర్తి, నక్కల పల్లి, శ్రీరంగాపురం గ్రామ పంచాయతీలలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్, కాలువలో పూడిక తీత పనులు, ఫారం పాండు పనులను ( వర్క్ ఐడి లు 1135872, 1656978, 1655975, 1656988, 1763236, 933761) పరిశీలించి, తదనంతరం మస్టర్ వెరిఫికేషన్ చేసి, పని ప్రదేశంలో ఏర్పాటు చేసిన నీడ, నీటి వసతిని పరిశీలించి, ఉపాధి హామీ వేతనదారులతో వారికి ఏర్పాటు చేసిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెలుగుప్ప, శ్రీరంగాపురం ప్రభుత్వ వైద్యశాల వారు సప్లై చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉపాధి కూలీలకు ఎంపీడీవో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో/ ప్రోగ్రాం ఆఫీసర్ సుబ్బ రాజు, ఏపీవో సూర్య ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్స్ నాగేంద్రప్ప, విజయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు మహేష్, వన్నూరు స్వామి, కేశవ రెడ్డి, నాగ రాజు పాల్గొనడం జరిగినది.



## వాహనాలు తనిఖీ చేసిన తహసిల్దార్, ఎంపీడీవో

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అధికారుల ఆదేశాలు మేరకు సాధారణ ఎన్నికలు - 2024 నిర్వహ ణలో భాగంగా, మంగళవారం మండలంలోని ఎఫ్ఎస్టి వారి అధ్వర్యంలో రామసాగరం నుండి కళ్యాణదుర్గం చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరినాథ్ రావు, ఎంపీడీవో/ ఎంసిసి అధికారి సుబ్బరాజు, ఎఫ్ ఎస్ టి అధికారి హుస్సేన్ పీరా, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహమ్మద్ వలి, పోలీసు కానిస్టేబుల్ రామాంజనేయులు, వీడియో గ్రాఫర్ సత్యనారాయణ పాల్గొనడం జరిగినది.

మాది విశ్వసనీయత...

## వారిది వెన్నుపోటు

▸▸ మొదటి పేజీ తరువాయి

మాకుంద న్నారు. జన్మభూమి కమిటీలను మళ్లీ తీసుకొస్తామని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందేమో అడిగి చూడాలన్నారు. మా పాలన చూసి నాకు ఓటేయండి అని అడిగే దమ్ము మా సీఎం జగనన్నకు ఉందని, నా 14 ఏళ్ల పాలన చూసి మా పార్టీకి ఓటేయండి అని అడిగే ధైర్యం నీకుందా చంద్రబాబు ప్రశ్నించారు.విద్యా వ్యవస్థను మెరుగు పరిచి సరైన విద్యను అందించడమే భవి ష్యత్ తరాలకు మన మిచ్చే ఆస్తి అని చెప్పే జగనన్నకు, రాష్ట్ర ప్రజలకు మంచి మధ్యాన్ని సప్లై చేస్తా నని చెప్పే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల మధ్య వ్యత్యాసం గమనించాలన్నారు.రెండవసారి అధికారం చేపడితే పేదలకు రెండింతలు మేలు చేస్తానని జగనన్న చెబుతుంటే, మేం గెలిస్తే ప్రత్యర్థుల అంతు చూస్తాం, పాతా ళానికి తొక్కేస్తామని చెప్పే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు కేవలం పగ తీర్చు కోవడానికి మమ్మల్ని గెలిపించండని అడు గుతున్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు ఇస్మాయిల్, ఖాసీం, గౌతమి ఓం ప్రకాష్, పట్టణ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వారికే

## ఓట్లు వేద్దాం..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీల అభివృద్ధికి పెద్దపేట వేసే వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికే రాష్ట్రంలోని ఎస్సీ సోదరులందరూ ఓట్లు వేసి గెలిపించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నత్తా యోనారాజు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గత ఐదేండ్ల వైసీపీ పాలనలో పేదలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల ఇంటి వద్దకే చేర్చిందని పేర్కొన్నారు. వైసీపీ సంక్షేమ పథకాలను చూసి రాష్ట్రాన్ని శ్రీలంకల మారుస్తున్నారని ఆరోపించిన చంద్రబాబు ఇప్పుడు టిడిపి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేస్తే రూ, 10 లక్షల కోట్లు అప్పు అవుతుందని, అప్పుడు చంద్రబాబు రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని, సీఎం జగన్ కు ఓటు వేసి గెలిపించుకుంటూనే మళ్లీ గడప వద్దకే సంక్షేమ పథకాలు వస్తాయని ఆయన తెలిపారు.



## ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా టీడీపీలో చేరిన 10వైసీపీ కుటుంబాలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చట్టం రామాంజనేయులు, తలారీ భాస్కర్, రామకోటి, బాధిపల్లేప్ప, కామసాని శివరాం, కామసాని నాగరాజు,గొల్ల శీనప్ప, తిమ్మానగౌడ్ల ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీకి రాజేనామా చేసి కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అల్లుడు దేవినేని అవినాష్ మరియు మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

## పాస్టర్లకు గౌరవ వేతనం అందించడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని చర్చి పాస్టర్లకు గౌరవ వేతనం అందించడంపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ మంగళవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో క్రిస్టియన్ సమాజానికి పెద్దపీట వేశారని, మరోసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడానికి పాస్టర్స్ అసోసియేషన్ తరపున కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పి మార్కు, సెక్రటరీ జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ వి మనషే, ట్రెజరర్ జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రూపస్ కుమార్, శాంత వర్ధన్, జహంగీర్, జాషువా, లాబాను సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు శతవర్థంతి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ఎస్ఎస్ బిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు శత వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి ప్రభాకర్ రాజు, కార్యదర్శి డాక్టర్ కె నిర్మలమ్మ, గవర్నింగ్ సభ్యులు డాక్టర్ రవీంద్ర, ఎర్రి స్వామి హాజరయ్యారు. అల్లూరి సీతారామరాజు సేవలు స్మరిస్తూ ఆయన ఆశయాలను కొనసాగిం చాలని పిలుపునిచ్చారు. అనంతరం అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నగరూరు రసూల్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎన్ఓపి రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సహాయకారి ఎఫికాన్ కీటకనాశిని

### పెనుబంక, పచ్చ దోమ, తెల్ల దోమ లక్షిత కీటకాలకు చెక్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రైతాంగానికి సహాయకారిని ఎఫికాన్ కీటకనాశిని పనిచేస్తుంది. ఇది పేనుబంక, పచ్చ దోమ, తెల్లదోమ లాంటి లక్షిత కీటకాల యొక్క అనేక జీవిత దశలపై ఇది అత్యధిక ప్రభావవంతమైనదని, వినియోగించిన మీదట, ఫీడింగ్, మొక్క గాయం నుంచి కీటకాలను ఎఫికాన్ త్వరగా ఆపుతుంది. దీని యొక్క అంతర్వాహిక గుణాల వల్ల ఇది సుదీర్ఘ కాలం పాటు అవశేష నియంత్రణ ఇస్తుందన్నారు. తన యొక్క అంతర్వాహిక గుణాల వల్ల, కొత్త పంట వృద్ధికి కూడా ఎఫికాన్ సుదీర్ఘ కాలం అవశేష నియంత్రణ ఇస్తుంది. అనేక రకాల ఇప్పుడున్న రసంపీల్చు కీటకాలను అదుపుచేయడంలో హద్దుల లోపు రైతులకు సహాయపడేందుకు ఈ నవీకరణ బిఎఎస్ఎఫ్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది. ప్రత్తి, కూరగాయలు లాంటి అనేక రకాల పంటల్లో చీడ పీడలపై సమర్థవంతంగా సుదీర్ఘ కాలం రక్షణ కల్పించేందుకు భారతీయ రైతులకు ఎఫికాన్ సహాయపడుతుంది. లేబుల్ సూచనల ప్రకారం అప్లై చేసినప్పుడు, పరాగసంపర్కాలతో సహా, లక్ష్యంకాని జీవరాశులు మిత్ర కీటకాలకు కూడా ఎఫికాన్ అత్యధికంగా అనువైనదని బిజినెస్ డైరెక్టర్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్, బిఎఎస్ఎఫ్ ఇండియా గిరిధర్ రణువ పేర్కొన్నారు.

## నగరంలో జనసేన, టిడిపి సంయుక్త ప్రచారం..

### అసెంబ్లీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సన్మానించిన 46వ డివిజన్ జనసేన నాయకులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల ను శిరసా వహిస్తూ జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇంచార్జ్ టి సి వరుణ్ సూచనలతో జనసేన నాయకులు కూటమి అభ్యర్థుల విజయానికి విస్తృత ప్రచారం చేస్తున్నారు. మంగళవారం నగరంలోని 46, 48వ డివిజన్లలో జనసేన టిడిపి నాయకులు సంయుక్త ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి విచ్చేసిన అనంతపురం అసెంబ్లీ అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ ను జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, 46వ డివిజన్ జనసేన నాయకులు రమణ, ఆయన సతీమణి విజయదుర్గ లు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను వివ రిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జై జనసేన జై టిడిపి నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు ఎం.సి.బాలన్న (అడ్వకే ట్), నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శిలు కుమ్మర మురళి, లాల్ స్వామి, సంపత్, నగర సహాయ కార్యదర్శులు వల్లం శెట్టి వెంకటరమణ, వీరమహిళలు దాసరి సరిత, మంజుల, నాయకులు పవనిజం రాజు, హీద్దూ, శ్రీనివాస్, నజీమ్, విజయ్ రాయల్, డీజే.రాఘవ, గోవర్ధన్, ఉదయ్, వంశీ, అనిల్, కాసిం జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 13 న అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాల ఏర్పాటు : డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి




**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయం నుంచి మంగళవారం జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఈబి.దేవి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ వైద్య అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 13వ తేదీన పార్లమెంట్ మరియు అసెంబ్లీకి జరుగుతున్నటువంటి ఎలక్షన్స్ కు సంబంధించి జిల్లాలో 2,236 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతున్నదని, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ఆదేశాలతో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు( ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ ) ఏర్పాటు చేయాలన్నారు. ప్రథమ చికిత్స కేంద్రాలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉండాలని, వైద్య సిబ్బంది తగిన ప్రథమ చికిత్స మందులతో చికిత్స అందించాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ నందు చికిత్స అందించలేని సందర్భంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని కోరారు. ప్రతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తప్పనిసరిగా ఉంచాలని, కోవిడ్ సంబంధిత జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రథమ చికిత్స కేంద్రాల్లో పనిచేసే సిబ్బందికి వైద్యాధికారులు తగు శిక్షణ ఇవ్వాలన్నారు. 13వ తేదీన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య అధికారులు మరియు ఇతర సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలన్నారు. జిల్లాలో ఏ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. సుజాత, డా.యుగంధర్, డా.అనుపమ జేమ్స్, డా.నారాయణ స్వామి, డా. రవిశంకర్, డిఎంఓ ఓబులు, ఎస్ఓ మహమ్మద్ రఫీ, ఫార్మసీ ఆఫీసర్ రమాశంకర్, మొదలగు వారు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా టీడీపీలో చేరిన 13వైసీపీ కుటుంబాలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మం డలం శీబాయి గ్రామానికి చెందిన వార్డు మెంబర్ హెచ్ ధనుంజయ, పాపారాయుడు, గోవిందు, బోయ రామాంజి, అక్కులన్న, గొల్ల బాలప్ప యాదవ్, రఫీ, బోయ అనిల్, ఇమామ్ సాబ్, నాగేంద్ర, వన్నూరుస్వామి, శీన, జీడిపల్లి ఎర్రిస్వామి లు వైసీపీ కుటుంబాలు మాజీ సర్పంచ్ రామ్మోహన్ యాదవ్ ఆధ్వర్యం లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీకి రాజీనామా చేసి కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

## ఫారెస్ట్ అధికారులకు జింకపిల్ల అప్పగింత



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోపేపల్లి తాండ గ్రామా నికి చెందిన దేవల నాయక్ కు ఆయన వ్యవసాయ బోరుబావి వద్ద ఓ జింక పిల్ల కనిపించింది. ఓ జింక ప్రసవించి అక్కడనే ఆ పిల్లలు వదిలేసి వెళ్లి పోవడంతో తల్లి కోసం రాత్రి నుంచి వెతికి లాడిన ప్రజలు లేకపో వడంతో ఉదయాన్నే వ్యవసాయ బోరుబావి వద్దకు వెళ్లడంతో కనిపించడంతో దానిని అటవీ శాఖ అధికారు లకు జింక పిల్లను అప్పగించినట్లు బయట తెలిపారు.

## ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ ఐ.ఆర్.ఎస్ (రిటైర్డ్)కు ఘన స్వాగతం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్దనున్న మాసినేని గ్రాండ్ హెూటల్ కు మంగళవారం సాయంత్రం ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ ఐ.ఆర్.ఎస్ (రిటైర్డ్) చేరుకున్నారు. ప్రత్యేక వ్యయ పరిశీలకులకి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తదితరులు పాల్గొన్నారు.





## సాధారణ ఎన్నికలు - 2024 ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా ఐ.ఎ.ఎస్ (రిటైర్డ్) ఘన స్వాగతం

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్దనున్న మాసినేని గ్రాండ్ హెూటల్ కు మంగళవారం సాధారణ ఎన్నికలు – 2024 ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా ఐ.ఎ.ఎస్ (రిటైర్డ్) చేరుకున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులకి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక సాధారణ పరిశీలకులకి గుంతకల్లు, తాడిపత్రి, సింగనమల, అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనీష్ సింగ్ అనంతపురం పార్లమెంటు నియోజకవర్గం, జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సి.అజయ్ నాథ్, అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పోలీస్ పరిశీలకులు రవి కుమార్ అనంతపురం అర్బన్, రాప్తాడు, సింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## రాప్తాడులో ఎటు చూసినా సైకిల్ హవా కనిపిస్తోంది

### ఈసారి అన్ని గ్రామాల్లో పసుపు జెండా ఎగురుతుంది ఎన్నికల ప్రచారంలో పరిటాల జ్ఞాన



**రాప్తాడు , మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సైకిల్ హవా కనిపిస్తోందని పరిటాల రవి పెద్ద కోడలు పరిటాల జ్ఞాన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఉదయం అనంతపురం రూరల్ మండలం, సోమలదొడ్డి పంచాయతీ, పాములాయి గ్రామాల్లో.. సాయంత్రం రామగిరి మండలం, పేరూరు పంచాయతీ, ఏడుగుర్రాలపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్థులు ఆమెకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్తూ కూటమి మ్యానిఫెస్టో చూపిస్తూ.. ఈ పథకాలు గురించి మీకు తెలుసా అని ఆరా తీశారు. అన్ని చోట్ల కూటమి మ్యానిఫెస్టో పై మంచి స్పందన కనిపించింది. ఈ సందర్భంగా పరిటాల జ్ఞాన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా స్పందన చూస్తుంటే.. కచ్చితంగా భారీ మెజార్టీ ఖాయమనిపిస్తోందన్నారు. ప్రతి ?ఒ?క్కరూ టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. రాప్తాడులో సునీతమ్మ అయితే అభివృద్ధి జరుగుతుందన్న అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు..

## ఈనెల 8న పోస్టల్ బ్యాలెట్ కు తుది గడువు

### ఇతర జిల్లాలకు చెందిన వారు పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలి : డీపీఓ ప్రభాకర్ రావు

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

ఈనెల 8వతేదీన పోస్టల్ బ్యాలెట్ కు తుది గడువు ఉందని, ఇతర జిల్లాలకు చెందిన వారు పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలని డీపీఓ ప్రభాకర్ రావు ఒక ప్రకటనలో కోరారు. అలాగే ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, స్పాట్ లోనే ఫార్మ్ 12 ను స్వీకరించి అర్హులైన ఉద్యోగులందరికీ ఓటు హక్కును కల్పించాలని ఈసిఐ ఆదేశించిందని, ఈ నెల 7 మరియు 8 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీషియన్ కేంద్రాల్లో ఓటు వేయవచ్చని తెలపడం జరిగిందన్నారు.

ఈనెల 8వ తేదీన ఒకరోజు మాత్రమే తుది గడువు ఉండడంతో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. మరియు 8 వతేదీ నుండి అత్యవసర సర్వీసులందు పనిచేయు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరడమైనది.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

● నార్పలలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

● ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

● కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని పిలుపు

● కాంగ్రెస్ యం.పి., ఎమ్మెల్యే అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన నార్పల ప్రజలు.



అనంతపురం, మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రం లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వజ్జల మల్లికార్జున, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సాకే శైలజనాథ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దేశం అభివృద్ధి సాధించాలంటే మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటూ వారు పిలుపునిచ్చారు. పేద ప్రజల గుండె చప్పుడు కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తోనే దేశం రాష్ట్రం అభివృద్ధి సాధించాయని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం పేద ప్రజల కడుపులు కొడుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దేశ భవిష్యత్తుకు పునాది రాయి వంటిదని వారు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్ల ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

విద్యతోనే అణగారిన వర్గాల అభ్యున్నతి...

ల్యాండ్ టైట్లింగ్‌పై అనవసర రాద్ధాంతం..

బీజేపీ అధికారంలో ఉంటే బీసీలకు అన్యాయమే..

విలేకరుల సమావేశంలో జస్టిస్ ఈశ్వరయ్య



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని జాతీయ బీసీ మాజీ చైర్మన్, విశ్రాంత హై కోర్టు చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం నగరంలోని ఓ ప్రైవేట్ హెూటల్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ అల్మండ్ రాజు, వైసీపీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ బీసీ రమేష్ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చేందుకు ప్రతిపాదించిన ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజల్లో గందరగోలాన్ని సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వందేళ్ల క్రితం భూములు సర్వే చేశారని, అనంతరం మళ్లీ సమగ్రమైన సర్వే జరగలేదన్నారు. భూములకు సంబంధించిన శాశ్వత హక్కులు కల్పించడంతో పాటు డిజిటల్ రికార్డుల రూపంలో వాటిని భద్రపరచడం ఎంతో గొప్ప కార్యక్రమం అని చెప్పారు. ఏపీలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం వేల కోట్ల రుపాయలు కేటాయించి కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడులు తీర్చిదిద్దడం హర్షనీయమన్నారు. విద్య ద్వారానే అణగారిన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేసిందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలకు గాను రెండు ఎంపీ స్థానాలను బీసీలకే కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే 14 అసెంబ్లీ స్థానాలకు గాను ఎస్సీ, బీసీ, మైనార్టీలకు 6 సీట్లను కేటాయించడం హర్షనీయమన్నారు. తాను నేషనల్ బీసీ కమిషన్ చైర్మన్‌గా దేశంలో అన్ని రాష్ట్రాలు తిరిగి బీసీల స్థితిగతులపై అధ్యయనం చేశానని చెప్పారు. కులగణన చేయడానికి కూడా ఇష్టపడని బీజేపీతో రాష్ట్రంలో తెలుగుదేశం, దాని మిత్రపక్షాలు జోడి కట్టాయన్నారు. సీఎం జగన్ కులగణన ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఎన్నికల కారణంగా తాత్కాలికంగా ఆగినప్పటికీ నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత కులగణన తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. సమావేశంలో బీసీ సంఘం ఉమ్మడి జిల్లాలో కోఆర్డినేటర్ భాస్కర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, రాష్ట్ర కార్యదర్శి రజక లక్ష్మీనారాయణ, రాయలసీమ అధ్యక్షులు వాల్మీకి హరి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజక అనిల్ కుమార్, ఈడగ సంఘం అధ్యక్షులు రామ్మోహన్ గౌడ్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు బెస్త వెంకటేష్, మత్స్యకార సహకార సొసైటీ అధ్యక్షులు వాల్మీకి నగేశ్, వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు శివ, బీసీ సంఘం టౌన్ ప్రెసిడెంట్ తేజ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కురుబ విష్ణువర్ధన్, రేణుక ఎల్లమ్మ సొసైటీ మాజీ చైర్మన్ పాలచెర్ల ఆదినారాయణ, నాయకులు చంద్రాయుడు, నరేంద్ర, పృథ్వీ, కర్ణ, రాఘవ, గణేష్, వంశీ, బాలాజీ, మైనార్టీ నాయకులు హిదయతుల్లా, వెంకీ, బోనాల రఫి, ఈశ్వరయ్య, బూసి, వెంకటేశ్, సాయి, దూదు, సోహెల్, ఆనంద్, చందు, నాగన్న, చంద్ర, ఎస్.వర్ధన్, ఏపీ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టీసీ నాగేంద్ర, లబ్బే రాఘవ, శివానంద, రాంబాబు, ఎంఎస్ఎఫ్ విద్యార్థి విభాగం తాడిమర్రి నరేంద్ర, వైసీపీ నాయకులు రాజు, కుర్ణి సంఘం అధ్యక్షులు మహాదేవ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఘు, సెక్రటరీ కాసన్న, నాయకులు శివ ప్రసాద్, ప్రభాకర్, మోహన్, రామచంద్ర, శేఖర్, సోము, శంకరప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఇదేమి విడ్డూరం!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇలా తమను చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యంగా తమపై వారి అధికారాలను రుద్దుతున్నారంటూ తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఆసుపత్రి కేవలం ఒకరితో మాత్రమే నడవదని అంశాన్ని గుర్తుంచుకోవాలని అందరూ కలిసికట్టుగా వ్యవహరిస్తేనే ఆసుపత్రి ముందుకు సాగుతుందని అంశాన్ని గుర్తుంచుకోవాలని వారు హెచ్చరిస్తున్నారు. కేవలం కొందరు అధికారుల స్వార్థ ప్రయోజనాల కోసం ఆసుపత్రి ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో వారు మండిపడుతున్నారు. ఆసుపత్రి వ్యవహారం ఇప్పుడే అద్వాన్నంగా మారిందని పెద్ద ఎత్తున గుసగుసలాడుతున్నారు. కేవలం ఒకరు ఇద్దరు అధికారుల స్వార్థ ప్రయోజనాలతో ఆసుపత్రిని భ్రష్టు పట్టిస్తున్నారు అంటూ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆసుపత్రిలో ఇటీవల కాలంలో ఏర్పాటు చేస్తున్న అనేక విభాగాలతో రోగులు వారి సహాయకులు తీవ్ర అవస్థలు పడుతున్న అవేమీ పట్టదన్నట్లుగా తమ ఇష్టం వచ్చినట్లు తాము వ్యవహరిస్తామంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.





# గెలుపు దిశగా శంకర నారాయణ?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏ నియోజకవర్గంలో చూసినా ఆయన విజయం పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందరికీ సుపరిచితుడు కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయనపై పూర్తి నమ్మకాన్ని కల్పించుకున్నారు. దీంతో కుల ప్రాతిపదికన కూడా ఆయనకు నియోజకవర్గంలో అత్యంత సాన్నిహిత్యం ఉండడంతో ప్రజలలోకి ఆయన దూసుకెళ్తున్నారు. జగన్ విడిచిన బాణం సిద్ధంగా ఉందంటూ ఆయా ప్రాంతాలలో ఆయనకు అశేష జనాదరణను కొద్ది రోజులలోనే ఏర్పరుచుకున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో ఆయన నిర్వహిస్తున్న సభలు ప్రచారాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎలాంటి దురుసు స్వభావం కాకపోవడంతో ఎంపీగా ఆయన పర్ఫెక్ట్ గా సెట్ అవుతారని చర్చ సాగుతోంది. నియోజకవర్గ పరిధిలో తన రాజకీయ అనుభవంతో ప్రజలలో బుల్లెట్ మాదిరిగా దూసుకెళ్తున్నారు. ఎక్కడ చూసినా ఆయన విజయంపై ఎవరికి వారు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ విశ్లేషకులు, ఆయన విమర్శకులు సైతం ఆయనను ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని జోస్యం చెబుతున్నారు. ఎమ్మెల్యేలతో ఎలాంటి విభేదాలు లేని కారణంగా అన్ని నియోజకవర్గాలలోను ఆయనకు ఎమ్మెల్యే అభ్యర్థులు బ్రహ్మరథం పడుతున్నారు. కుల మతాలకు అతీతంగా వ్యవహరించే వ్యక్తి కావడంతో ఆయనకు ప్రజాదరణ కూడా మెండుగా లభిస్తున్నది. ఆయా నియోజకవర్గాల పరిధిలోను ఆయనను గెలిపిస్తామని ప్రతి ఒక్కరు మాట ఇస్తున్నారు. రానున్న ఎన్నికలలో ఆయన అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని అంటున్నారు.

# వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడుదాం

▸▸ మొదటి పేజీ తరువాయి



మహిళలు మంగళారతులతో స్వాగతం పలికారు ప్రతి వార్డులలోనూ అభిమానులు ప్రజలు ఆయనకు ఆనందోస్తాలతో నృత్యాలు చేస్తూ పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదిస్తున్న ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానన్నారు. నాపైన మీరు చూపిస్తున్న అభిమానానికి నేను రుణపడి ఉంటాను అని, పూర్వజన్మ సుకృతం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా మూడోసారి ముచ్చటగా నాపై నమ్మకంతో ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రజలను కోరారు. జరిగిన ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో జగన్ పాలన తో అరాచకాలకు అక్రమాలకు రాష్ట్రం బలైపోయింది అన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుదామంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 13న జరుగును ఎన్నికలలో ప్రజలు ఎమ్మెల్యే నాకు, ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథికి రెండు ఓట్లు సైకిల్ గుర్తుకే వేసి వేయించి గెలిపించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమ న్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. మంగళ వారం ఉదయం 17,25,27,28,18,19,20 వార్డులకు సంబంధించి దక్షిణ మూర్తి ఆలయం, అంబేద్కర్ నగర్, కంసాలపేట., మెయిన్ బజార్, కోట ఏరియా వాల్మీకి సర్కిల్, బోయపేట, యల్లమ్మ దేవాలయం, నిమ్మంపల్లి, సత్యనారాయణ పేట, ఆజాద్ నగర్ లలో రోడ్ షో నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం 21,30,31, 32,33,34, 35, 36సంబంధించి పరిగి రోడ్డు, మోతుక పల్లి,హుస్నాబాద్, అహ్మద్ నగర్,శ్రీకంఠపురం, మోడల్ కాలనీ తది తర ప్రాంతాలలో రోడ్ షో నిర్వచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి,నాయకులూ, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం

▸▸ మొదటి పేజీ తరువాయి



పెట్టడం జరిగింది అన్నారు. రాష్ట్ర, గ్రామ, ప్రజా అభివృద్ధి జరగాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం కూటమి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ ఓవర్సీస్ స్కాలర్షిప్ కోసం గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**– జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జాతీయ ఓవర్సీస్ స్కాలర్షిప్ కోసం 2024బి25 విద్యా సంవత్సరానికి సంబంధించి గిరిజన విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 2024బి 25 విద్యా సంవత్సరానికి సంబంధించి మాస్టర్ లెవెల్ పీహెచ్డీ, పోస్ట్ డాక్టోరల్ పరిశోధన ప్రోగ్రాములు చేయు గిరిజన విద్యార్థులకు జాతీయ స్కాలర్షిప్ పథకం కింద ప్రధానం చేయుటకు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కు అవసరమైన అర్హత ప్రమాణాలను, సూచనలను హెచ్ టి పి పి://ఓవర్సీస్. ట్రైబల్.జిఓవి.ఇన్లో పొందాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం కింద 20 మంది గిరిజన విద్యార్థులకు జాతీయ స్కాలర్షిప్ ప్రధానం చేయబడుతుందని, ఈనెల 31వ తేదీ లోపు గిరిజన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ అధికారి తెలియజేశారు.

## మిత్రుల ఔదార్యం..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తమ తోటి స్నేహితుడు అకస్మాత్తుగా మరణించడంతో పదవ తరగతి లోని బ్యాచ్ మిత్రులు వారి కుటుంబానికి తమ తోచినంత సహాయం చేయాలని తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. 101 బూత్ మెంబర్ టిడిపి మెంబర్ గా పనిచేస్తున్న దాసరి కుమార్ ఇటీవల మరణించారు.దాసరి కుమారు భార్య రాధా, ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు దుర్గ, పదవ తరగతి రెండవ కూతురు అంజలి,కుమారుడు తొమ్మిదోవ ఎనిమిదో చదువుతున్నారు. ఇతనిది నిరుపేద కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు అని మిత్రబృందం వారి కుటుంబానికి రూ.55,000 ఆర్థిక సహాయం అందజేశారు.

## సంక్షేమ, అభివృద్ధి ప్రభుత్వానికి మా మద్దతు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కులం మతాలకు అతీతంగా అర్హులే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైయస్సార్సీపీ ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణయ్య మాదిగ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక ఎన్జీవో హెూం లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ వైఎస్ఆర్సిపి జగన్ మోహన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ మైనార్టీ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ప్యాకేజీల కోసమే చంద్రబాబు వద్ద మాదిగ జాతిని తాకట్టు పెట్టాడని విమర్శించారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే, అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పనిచేస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, హెచ్ఎస్ ముత్యాలు, సూరి, జే ముత్యాలు ,ఆదిశేషు, గురు, శంకర నారాయణ, చదువు ముత్యాలు పాల్గొన్నారు.

## మైనార్టీలను కించపరిస్తే సహించం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మైనార్టీలను కించపరిస్తే సహించమని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం నగరంలోని వైసీపీ కార్యాలయంలో మరాఠీ నాయకులు మాట్లాడుతూ నగరంలో నీ సప్తగిరి సర్కిల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ని, మైనార్టీ నగర మేయర్ ను అపదజాలంతో దూషించడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంత అభివృద్ధిపై మాట్లాడడం సరికాదని అనంతపురం ఇంత అభివృద్ధి జరిగిందో కళ్ళకు కనపడలేదా అంటూ ఎద్దేవ చేశారు. ఐదు సంవత్సరాల పాలనలో రెండు సంవత్సరాల కరోనా తో వృధా అయిన కేవలం మూడు సంవత్సరాలలో అభివృద్ధి ఏంటో చేసి చూపించిన ఘనత అనంత వెంకట్రామిరెడ్డి అని తెలిపారు. మరోసారి మైనార్టీలను కించపరిచే విధంగా ఎక్కడైనా మాట్లాడితే ఊరికే ఉండబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి గుల్జార్ పేట్ షేక్ కాజా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనారిటీ విభాగం షేక్ నియాజ్ అహ్మద్, మైనారిటీ నాయకులు. వేముల నదీమ్ అహమ్మద్, మన్సూర్, నిజాం, జేఎం భాష, అలీమ్, షేక్ మునీరా బేగం, దాదా. పాల్గొన్నారు.





# తొలకరి జల్లులతో అనంత పులకరింత..





## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని టిడిపి నాయకులు చెవిటి చంద్రా రెడ్డి అన్నారు. మంగళ వారం మండల పరిధి లోని ఏం అగ్రహారం పంచాయతీలో టీడీపి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఇంటింటా కలియ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల సైకిల్ గుర్తు కు ఓటు వెయ్యాలని అభ్యర్థించారు.ప్రతిఇంటా తిలకాలు దిద్దుతూ ప్రజలుఅపూర్వ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి తప్పుడు హామీలతో అదిలం ఎక్కి ప్రజలను మోసం చేస్తున్నా రని, నవ రత్నాలు పేరుతో ప్రజలను నిండా ముంచారని,.మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు అధికారం లో ఉన్నపు డు నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేశారని, ప్రతి ఇంటా ఐటి వెలుగులు నింపా రని, మహిళా సంఘా లను ఏర్పాటు చేసి వారి ఆర్థిక పెంపుద లకు కృషి చేశారని, బడుగు బలహీన వర్గాల వర్గాలు సైతం అన్ని రంగాల్లో ముం దుకు తెచ్చార ని, ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్ ఇస్తూ నిరుద్యోగులకు అండగా ఉండేవా రని, ఇన్స్యూరెన్స్, రుణ మాఫీ పథకాలను అమలు పరచి రైతన్న లకు అండగా ఉన్నారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ పాలనలో అభివృద్ధి కుంటూ పడిందని, రాష్ట్ర భివృద్ధి చెందా లన్న, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని, ప్రజావ్య తిరేక ప్రభుత్వం కు ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, బాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## వ్యక్తి ఆత్మహత్య..

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పి. సడ్లపల్లి గ్రామస్తులు కే. గంగాధరప్ప కుమారుడు కే.లక్ష్మీనారాయణ 37 అనే వ్యక్తి తనకు పెళ్లి సంబంధాలు కుదరడం లేదని జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు లేపాక్షి పోలీసులు తెలిపారు. తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పి.సడ్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ పొలం పనులు చేసుకుంటూ ఉండేవాడు అతనికి 37 సంవత్సరాల వచ్చిన ఎక్కడ పెళ్లి సంబంధాల కుదరలేదు. దీంతో మనస్థాపానికి గురై మంగళవారం ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు.



## జననేత జగనన్నను ఆదరించండి

**– ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : జననేత జగన్నను ఆద రించాలని ఆలయ కమిటీ చైర్మన్ డి భాస్క ర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధి లోని కుట్లపల్లి, దేవరిం టి పల్లి లో వైఎస్ ఆర్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల మద్దతు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ పంచ్ రత్నమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంకు ఇంటింటా అపూర్వ స్పందన లభించింది. నాయకులు కలిసి ఇంటింటా తిరు గుతూ కర పత్రాలు అందిస్తూ ఫ్యాన్ గుర్తు కు ఓటు వేయాలని కోరారు. దేవరింటి భాస్కర్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం ప్రజలు శ్రేయస్సుకు కృషి చేస్తున్నార ని, ప్రజల సంక్షేమమే ధ్యే యంగా అనేక పథకా లను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నా రని, మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ సచి వాలయ స్థాపనకు కృషి చేశారని,అనేక రకాలుగా పేదలుకు ఎనలేని కృషి చేశారునీ సంక్షేమ సృష్టి కర్తను మరోసారి ముఖ్య మంత్రిగా ఎన్నుకోవాలని, ఓటు రూపంలో ప్రతి పక్షంకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్ర పాల ఏకిల డైరెక్టర్ దశరథ నాయుడు, అగ్రో కమిటీ చైర్మన్ ముస్తఫ, లోటిరీ ముస్తఫా, నజీర్, ఆనంద్ రెడ్డి, సోము రెడ్డి, శేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, ఫాస్టర్ జాషువా నాయక్, ఆనంద్ రెడ్డి. రఫీ, ఖాదర్ వలి,సూర్య శేఖర్ రెడ్డి, బోనాల ఖాదర్ వలి, కార్య కర్తలు అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మానేపల్లిలో ఇంటింటా వైసిపి ప్రచారం

లేపాక్షి మేజర్ న్యూస్:– మండల పరిధిలోని మానేపల్లి లో వైసిపి నాయకులు మంగళవారం నాడు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల, వేణుగోపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ శంకరప్ప ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచార కరపత్రాలు అందించి వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని ఓటర్లకు విన్నవించారు, ప్రజా సంక్షేమం కోసం కృషిచేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి మరొక్కసారి సీఎం పదవి చేపడితే మరింత అభివృద్ధి అవుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ వైసీపీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాజు వైసిపి నాయకులు సదాశివ గౌడ్, వెంకటేష్, మంజునాథ్, కే.పీ .అంజనప్ప, వై. అంజనప్ప బి .ఆదినారాయణప్పా, అశ్వర్థ నారాయణ శెట్టి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాలవ గెలుపునకు
# విస్తృత ప్రచారం

**- డిఎన్ మంజునాథ్**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి కాలువ శ్రీనివాసులు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఉడేగోళం గ్రామానికి చెందిన డీఎన్ మంజునాథ్ దంపతులు ఉడేగోళం, ఆయతపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. గత పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఓడిన తర్వాత పార్టీ కోసం పార్టీ గెలిపించడం మంజునాథ్ పార్టీ ప్రతి కార్యక్రమానికి హాజరు కావడం, మీరు బెంగళూరు స్థిరపడడంతో అక్కడనుండి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాలువ శ్రీనివాసులు ను గెలిపించడానికి బెంగళూరు సిటీ నుంచి వారి స్వగ్రామం కు రావడం విశేషం. ఈ గ్రామాలలో పార్టీ నాయకులతో ప్రతి ఇంటికి వెళ్లి గెలిపించాలని మంజునాథ్ దంపతులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి దళితులను చిత్రహింసలకు గురిచేసిన వైయస్సార్ కాంగ్రెస్, రాక్షస పార్టీ,రాక్షసి పాలన అంతం కావడానికి రాష్ట్రంలో దళితులంతా ఏకమయ్యారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో అభివృద్ధి తెలుగుదేశం అభ్యర్థి కాల్వ శ్రీనివాసులతోనే సాధ్యమని అన్నారు. నియోజకవర్గంలో దళితులకు అండగా ఉండి, దళితులపై దౌర్జన్యాలను ఆపుతూ దళితుల కుటుంబ సభ్యులుగా కాలువ శ్రీనివాసులు ఉన్నారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి కాలువ శ్రీనివాసులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో ప్రజలను మంజునాథ్ దంపతులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం యూత్ లీడర్ పృథ్వి, చిన్న మల్లప్ప, ఓబన్న, మద్యానప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**




**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల ప్రజలందరూ మీ ఓటు హక్కును ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో శాంత వాతావరణం ఏర్పడే విధంగా పోలీసులు ప్రజలకు అండగా ఉంటారని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కళ్లెం గ్రామంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ మార్క్ నిర్వహించారు. ఈ గ్రామంలో ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో ప్రతి గ్రామాలలో పోలీస్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో బిఎస్ఎఫ్ సిబ్బంది అదనపు పోలీస్ సిబ్బంది డి హీరెహల్ పోలీసు బృందం తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రంలో నిర్మిస్తున్న ప్రహరీని పరిశీలించిన అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సాదారణ ఎన్నికలు నిర్వహణ లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కోనాపురం ఎంపీపీ స్కూలుకు చుట్టు ప్రక్కన నివాస గృహాలు ఉన్నందున, సదరు స్కూల్ కు ప్రహరీ గోడ లేనందున తక్షణమే నిధులు మంజూరు చేసి, 3 రోజుల లోగా ప్రహరీ గోడ నిర్మాణమును పూర్తి చేయాలని సంబంధింత అధికారులను ఆదేశించడం జరిగినది. ఈ నిర్మాణ పనులను ఎస్ఐ శివ, పిఆర్ఏఈ సుధాకర్, వర్క్ ఇన్స్పెక్టర్ రంగన్న, పరిశీలించారు.

## కంచి సముద్రంలో ఓ మహిళ ఆత్మహత్య?



**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని కంచి సముద్రం ఎస్సీ కాలనీ లో వివాహిత మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కంచి సముద్రం గ్రామానికి చెందిన ఆదినారాయణమ్మ 42 భర్త అయిదారు ఏళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు . ఆదినారాయణమ్మ కొంతకాలం క్రితం నుండి ఇంటి ప్రక్కన ఉన్న అంజి అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పరచుకుంది. ఈ విషయంగా ఆమె కుమారుడు తల్లి తో విభేదించిన ప్రయోజనం లేకపోయింది. అయితే ఆదినారాయణమ్మ సొంతంగా కొనుక్కున్న ఆటోను కూడా అంజి నడుపుతున్నాడు. అయితే ఆటోలో వచ్చిన ఆదాయం ఒక పైసా కూడా ఆదినారాయణమ్మకు ఇవ్వడం లేదని ఆమె కుమారుడు పేర్కొన్నారు. అదేవిధంగా ఇటీవల మృతురాలు ఒక ఆవులు అమ్మగా వచ్చిన 90000 మొత్తాన్ని కూడా అంజి తీసుకున్నట్లు ఆమె కుమారుడు పేర్కొన్నాడు. గతకొంత కాలంగా వారిద్దరి మధ్య సమన్వయం కొరబడడంతో వారిద్దరి మధ్య కొట్లాట జరుగుతున్నట్లు మృతురాలి కుమారుడు పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో ఆమె ఇంటి పక్కనే ఉన్న పాత ఇంటిలో కిటికీ చువ్వకు తాడు వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే మృతురాలు ఉన్న స్థితిని బట్టి హత్య లేక ఆత్మహత్య అన్న విషయం పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

## వైసీపీపై ఆ పార్టీ కార్యకర్తలకే నమ్మకం పోయింది

**-నియోజకవర్గంలో వైసీపీ నుంచి ఇంకా కొనసాగుతున్న వలసలు**



**రాప్తాడు, మేజర్ న్యూస్ :** వైసీపీపై రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే నమ్మకం లేకుండా పోయిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత, పరిటాల సిద్దార్థల సమక్షంలో పలు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పార్టీలోకి చేరారు. అనంతపురం రూరల్ మండలం, కందుకూరు, కనగానపల్లి మండలం, వేపకుంట, చెన్నమనాయునికోట, నెమలివరం, ఆత్మకూరు మండలం, తలుపూరు, డి.కె.తండా, చెన్నేకొత్తపల్లి మండలం, హరియాన్ చెరువు, రాప్తాడు, ఇటికలపల్లి గ్రామాల నుంచి వైసీపీ వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ ఎన్నికలకు ఇక నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని.. మీరు ఒక్కొక్కరు పది మంది చేత టీడీపీకి ఓటు వేయించాలని సూచించారు. టీడీపీలోకి వస్తున్న వలసలు చూసి ప్రకాష్ రెడ్డి తట్టుకోలేక పోతున్నారన్నారు. పైగా నిన్నటి వరకు జెండా మోసిన నాయకుల్నే అవమానిస్తున్నారని సునీత అన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయండి

**- మండల టిడిపి నాయకులు**

**-తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన రామగిరి మండల టిడిపి నాయకులు...**



**రామగిరి మేజర్ న్యూస్ :** ల్యాండ్ టైటిలింగయాక్ట్ చట్టంను వెంటనే రద్దు చేయాలని రామగిరి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం రామగిరి మండలం లోని తహసిల్దార్ కు వారు వినతి పత్రాన్ని సమర్పించారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం లోని పలు ప్రతిపాదనల దుష్పరిమానాలతో రాష్ట్ర రైతాంగం మొత్తం తీవ్ర భయాందోళనకు లోనైంది వీటికి సంబంధించిన రోజుకి వెలుగులోకి వస్తున్న సమాచారంతో తాత ముత్తాతలు తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించిన స్వార్ధమైన భూములు భవనాలు ఇతర ఆస్తులపై ప్రస్తుత యాజమాన్య హక్కులు అతి సులువుగా అన్యాక్రాంతం కానున్నాయని , ఈ సమాచారం అన్ని వర్గాల రైతులకు తీవ్ర కలవరానికి అశాంతి కి గురి చేస్తుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ చట్టంలోని ప్రతిపాదనలో నిశితంగా పరిశీలిస్తే భూములు భవనాలు ఇతర ఆస్తులు ప్రస్తుతం అనుభవంలో ఉన్న యజమానులు చేతుల్లో నుంచి చేజారి పోయినట్లు కనిపిస్తోందని, కేంద్ర నీతి అయోగ ప్రతిపాదనలకు పూర్తి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించడానికి పూనుకోవడం ఈ చట్టాన్ని రూపొందించడంలోని దురుద్దేశాన్ని ఎత్తిచూపుతోంది. ఇది పూర్తిగా రైతాంగ వ్యతిరేక చట్టం కావున ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పరందామయాదవ్ మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు మండల క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ గుర్రం శ్రీనివాసులు నాగేష్ నాయుడు మాదాపురం శంకర్ దుర్గప్ప క్రాంతి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకుందాం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఈ నెల 13న జరిగే ఎన్నికలను ప్రశాం తంగా నిర్వహించుకుం దామంటూ ఎస్సై విజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం సాయంత్రం మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించు కోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఇలాంటి ఆవేశాలకు ఉద్రేకాలకు లోను కాకూడదని ఇలాంటి గొడవలకు తావివ్వకుండా ఒకరికొకరు పరస్పర అవగాహనతో ముందుకు వెళ్లాలని గొడవలకు కారణమైతే ఎవరిని ఉపేక్షించేది లేదని తెలియజేశారు. ఏ ఒక్క చిన్న సమస్య కూడా జరగకుండా ఎన్నికలు నిర్వహించుకోవడానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు ముందుకు వెళ్దాం అంటూ తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్ధ లింగప్ప, డివి ఆంజనేయులు, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, రామకృష్ణ, సంజీవరెడ్డి వెంకటేశ్వర్లు, అనిల్, బోరుగోపాల్, శివప్ప, గోవిందు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, నారప్ప తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

**-టిడిపి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు జి వెంకటశివుడు**



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జి.వెంకటశివుడు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో తహసిల్దార్ భారతికు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టంతో ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందన్నారు. ఆ చట్టం ద్వారా భూ యాజమాన్య హక్కులను అన్యాక్రాంతం చేసేలా ఉన్నాయన్నారు. ప్రజల ఆస్తులను వైసీపీ నేతల పరం చేసేందుకే జగన్ కుట్రపన్నారని ఆరోపించారు. రైతాంగానికి వ్యతిరేకంగా ఉన్న ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బర్దివలి, నాయకులు నంద్యాల రంగారెడ్డి, గోవర్ధన్ గౌడ్, ఎల్లప్ప గౌడ్, సుధీర్ గౌడ్, సుధాకర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ కుమార్, మాజీ సర్పంచిలు ఎ.నరసింహులు, వైకుంఠ, తదితరులు పాల్గొన్నారు.



## ఓడీసీలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రోడ్డు షో

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి మంగళవారం ఓబుల దేవర చెరువు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వ హించారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు రోడ్ షో ద్వారా పిలు పునిచ్చారు. కార్యక్ర మానికి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అడుగడుగున, నీరాజ నాలు పలుకుతూ, ఉత్సాహంతో కదం తొక్కుతూ రోడ్ షో జన సంద్రంగా మారిం ది. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి.పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు షో రెట్టిం పు ఉత్సాహంతో కార్య కర్తలు జై తెలుగుదేశం.. జై పల్లె రఘునాథ్ రెడ్డి.. జై పల్లె సింధూర రెడ్డి అంటూ నినా దాలతో హోరెత్తిం చారు. అనంతరం ఈ రోడ్డు షో లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ రెస్కో చైర్మన్ న్యాయవాది రాజశేఖర్, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్ , కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబులరెడ్డి, కొండ కమర్ల యువనేత, ఎద్దుల ప్రమోద్ రెడ్డి, సర్పంచులు, శంకర్ రెడ్డి, నాగేంద్ర, ఎంపీ టీసీ శ్రీన, నిజాం, తుమ్మల మహబూబ్ బాషా, చంద్ర, బిజెపి రంగారెడ్డి, కుమార్ రాయల్, రాజారెడ్డి, అంజనప్ప, సుధాకర, నరసింహులు, ప్రభా కర్ రెడ్డి, పీట్ల మనోహర్, చవట కృష్ణ య్య, గంగాద్రి, చిన్న రాయుడు, టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరిక



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో మంగళ వారం నంబులపూలకుం ట మండలం మండలం ధని యాని చెరువు పం చాయతీ సోమ రాజుకుంట కు చెందిన 15 వైసిపి కుటుం బాలు పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారు ఎస్ రాజశేఖర్ నాయుడు, ఎస్.నాగేశ్వర నాయు డు,ఎస్.వీర కొండయ్య నాయుడు, కే . సురేష్, కే. వెంకటేష్, టి.మల్లేష్, ఏం. రెడ్డప్ప కి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్య. క్రమంలో నాయకులు కొత్త శివారెడ్డి, పాలకొండయ్య,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల ప్రచార హోరు..

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో మంగళవారం న్యూ ఎస్సీ కాలనీ నందు పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుం ట శ్రీధర్ రెడ్డి కోసం వైఎస్సార్సీపీ నాయకులు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతి ఇంటింటికి వెళ్లి జగనన్న చేపట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ తప్పనిసరిగా ఓటు వేసి అఖండ మెజారిటీతో పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరియు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల కార్యదర్శి పసల నాగభూషణ మహిళా అధ్యక్షురాలు తిరుపాలమ్మ ఎంపీటీసీ నీలూరు ఈశ్వర్ సచివాలయ కన్వీనర్ పుష్ప సాకే ఓబులేసు , వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఫెసిలిటేషన్ సెంటర్‌లో కరువైన సదుపాయాలు

**– అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేసిన ఉద్యోగులు**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని చిన్న పల్లి ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు అధికారులు సరైన సదుపాయాల కల్పించకపోవడంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ఉద్యోగులు తీవ ఇబ్బందులు పడ్డారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని అధికారులు పేర్కొనడంతో పలు ప్రాంతాల నుంచి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో వచ్చారు. పాఠశాల ఆవరణంలో ఒక గది నందు ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసిన అధికారులు అక్కడ సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో ఎండ వేడిమికి తాళలేక మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటలపాటు నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నెలకొంటున్న సమయంలో తగిన ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు, తూతూ మంత్రంగా శామియనాలు వేసి వదిలి వేయడంతో ఎండకు తాళలేక మహిళ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన ఉద్యోగ ఉపాధ్యాయులు తమ ఓటు ఎక్కడ ఉందో తెలియక



ఆందోళనకు గురికాగా, వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఉద్యోగులు పలుమార్లు అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ఓటు హక్కు విషయంలో సందేహాలను నివృత్తి చేసి వారికి పోస్టల్ బ్యాలెట్ కల్పించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉద్యోగులు అధికారులపై ఆందోళన వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ఓటు వేయడానికి వస్తే అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వకపోగా, సమాధానాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని, తిరిగి రేపు రండి అంటూ పేర్కొనడంతో ఉద్యోగులు అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

## జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా ఇంతియాజ్ నియామకం..



కదిరి, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులుగా నల్లచెరువు మండలానికి చెందిన బార్ ఇంతియాజ్ అహ్మద్ ను రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి, మైనార్టీ మచ్చ అధ్యక్షులు షేక్ బాబ్జి నియమిస్తూ ఉత్తర్వు లు జారీ చేశారు. ఈ సందర్భంగా నియామకం బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, న్యూ మోర్చా అధ్య క్షులు మిట్ట వంశీకృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షు లు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు తలుపుల గంగాధ ర్ లు ఆయనను ఘనంగా సన్మానిం చారు. తనపై నమ్మకంతో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర పార్టీ అధిష్టానం నకు కృతజ్ఞతలు తెలియజే స్తున్నట్లు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లాలో బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో వైసిపి నాయకులు విస్తృతంగా ప్రచారం



లేపాక్షి మేజర్ న్యూస్:– మండల కేంద్రమైన లేపాక్షి గ్రామపంచాయతీ లోని బింగిపల్లి, కుర్లపల్లి, గలిబి పల్లి గ్రామాల్లో వైసీపీ నాయకులు మంగళవారం నాడు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, బాలాజీ మనోహర్,బోర్ల అంజిన రెడ్డి,జే సి ఏస్ కన్వీనర్ శ్యాంప్రసాద్ రెడ్డి,నిసార్ అహ్మద్,అంగడి రామంజి, బింగిపల్లి ఆదినారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రసాద్,అన్సర్,ఇర్ఫాన్,ముజ్జు, చరణ్ రెడ్డి,మంజు,కర్లపల్లి నంజిరెడ్డి,వెంకట రెడ్డి,భాస్కర్ రెడ్డి , ముత్తు, తదితరుల పాల్గొన్నారు.

## ప్రచారంలో ముందంజలో డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రచారంలో డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు ముందంజలో కొనసాగుతున్నారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గాజు గ్లాసు గుర్తుకు,బ్యాలెట్ వరుస నంబర్ 6 కు తమ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి నన్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని తాడిపత్రి నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.తద్వారా తాడిపత్రి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

## నల్లమాడలో వైసిపి రోడ్ షో..

నల్లమాడ, మేజర్ న్యూస్:మండల కేంద్రమైన నల్లమాడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడు రోడ్ల కూడ లిలో సింగర్ నిర్మల రాథోడ్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. సంద ర్భంగానే సింగర్ నిర్మల్ రాథోడ్ మాట్లా డుతూ ప్రజలకు మేలు చేసే జగనన్న పాలన... అదేవిధంగా నియోజ కవర్గ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ్యులు మాట్లా డుతూ నియోజకవ ర్గానికి అభివృద్ధి చేశారని, భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని నియోజకవర్గంలో నన్ను గెలిపిస్తే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారం లోకి వస్తే ఈ పథకా లన్నీ రద్దు అవుతా యని పేర్కొన్నారు. అందుకోసం నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రం అభివృద్ధి కావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి

## - విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు - ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్



తనకల్లు, మేజర్ న్యూస్ :ఐదు సంవత్సరాల నుంచి రాష్ట్ర అభివృద్ధి శూన్యం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారం రావాలి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావా లని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళ వారం మండల పరిధి లోని కోటపల్లి దండు వారిపల్లి, భీమ్లా నాయక్ తండా, ముండ్లవారిపల్లి, పెద్దపల్లి, సుబ్బ రాయనపల్లి, వరాలపల్లి, ఏనుగుండు తండా, దేవలంతాండా, సి.జి ప్రాజెక్ట్, ఎగోదట్లపల్లి, దిగొదెట్లపల్లి, మబ్బువారి పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్య క్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికొండ వెంకటప్రసాద్ గ్రామాలలోకి రాగానే పెద్ద ఎత్తున మహిళలు గ్రామస్తులు పూల మాల డబ్బులతో ఘన స్వాగతం పలికారు. అనం తరం ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారధిని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట ర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజల ద్వారా ఓట్లు వేయిం చుకొని గెలిచిన తర్వా త జగన్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. గడిచిన ఐదు సంవ త్సర కాలంలో జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా అవి నీతి అక్రమాలు అరా చకాలు భూకబ్జాలు ఇసుక మాఫియా మైనింగ్ మాఫియా ఎర్రచందనం అక్రమ రవాణా అక్రమ కేసులు బనా యింపు భౌతిక దాడులు తదితర అక్రమాలు తప్ప సాధించిందేమీ లేద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి, వేయించి చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి గాను, తెలు గుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాల న్నారు. ఈ కార్యక్ర మంలో బంగారు కృష్ణమూర్తి, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీ నర్లు రాజారెడ్డి శంకర్ నాయుడు, సీనియర్ నాయకుడు ఆనంద్ రెడ్డి బ్రహ్మానందరెడ్డి హరినాయక్, కొక్కంటి దినకర్ నాయుడు, మండల మహిళా నాయకురాలు తోట సరోజమ్మ, సోంపాలెం నాగభూషణ క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లి కార్జున, కావిడి ప్రవీణ్ కుమార్, గేమే నాయక్ తండ సర్పంచ్ కాంత మ్మ, ఉత్తన్న నాయక్, శ్రీరాములు నాయక్, శంకర్ నాయక్, వాల్మీకి అశోక్, చెన్నకృష్ణ, వెంకట నారాయణ, మాజీ సర్పంచ్ గోవిం దు, బుగిడి చంద్ర, అరటికాల రవి, మాజీ ఎంపీటీసీ రమణయ్య, రమణారెడ్డి, చిన్నప్ప, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం

# జగనన్నని మరోసారి సీఎం చేద్దాం

## - ఇంటింటా ప్రచారంలో కోటి సురేష్



బత్తలపల్లి మేజర్ న్యూస్: ఈనెల 13న జరిగే ఎన్నికలలో ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రా మిరెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బత్తలపల్లి మండల వైసిపి నాయకుడు కోటి సురేష్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాల్యవంతం గ్రామంలో ఇంటింట ప్రచారంలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం అభివృద్ధి చెందాలంటే కేతిరెడ్డి ఒక్కనికే సాధ్యమని ప్రతి ఒక్కరూ కూడా వైసిపికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బగ్గిరి బైపు రెడ్డి, కన్వీనర్ జయరామిరెడ్డి, తంబాపురం జై చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, నల్ల బోయినపల్లి రామకృష్ణారెడ్డి, ఎర్రాయిపల్లి ఈశ్వరయ్య, వెంకట్ రెడ్డి, కార్యకర్తలు శరబ్ యోగానంద చారి, బిల్ల సూరి,కోటి మోహన్ , చంద్ర, కోటి గురుమూర్తి, ఆర్మీ నరసింహారెడ్డి, తలారి సురేష్, తలారి సోము, పెద్దన్న, మనోహర్, మాల్యవంతం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సొంతగూటికి చేరిన కౌన్సిలర్ రాజశేఖర్ ఆచారి

## - ఆహ్వానించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ కౌన్సిలర్ రాజశేఖర్ ఆచారి తిరిగి సొంతగూటికి (టిడిపి) లోకి చేరారు. మంగళవారం సాయంత్రం పట్టణం లోని ఆయన వార్డులో ఏర్పాటు చేస్తున్న సమావేశానికి టిడిపి ఎమ్మెల్యే పార్టీ కంది కుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలకు చేరారు. రాజశేఖర్ ఆచారి పార్టీలలో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకట ప్రసాద్ గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. వార్డు పరిధిలో విస్తృతంగా ప్రచారం చేసి టిడిపి గెలుపు నకు పాటుపడ తానన్నారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు శీలకం మధుసూదన్ రెడ్డి, భైరవప్రసాద్, కౌన్సిలర్ కిష్టప్ప, మహబూబ్ బాషా నాయకులు పాల్గొన్నారు.



# ధనవంతుల రాజకీయాలకు స్వస్తి పలకాలి



అనంతపురం , మేజర్ న్యూస్: ఆయనో జర్నలిస్ట్..పైగా న్యాయవాది కూడా. రాజకీయాల్లో ధనప్రభావం లేకుండా సామాన్యులు సైతం చట్టసభల్లో అడుగు పెట్టాలనే ఉద్దేశంతో 2024 ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో దిగారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జర్నలిస్ట్ గా, న్యూస్ రీడర్ గా, న్యాయవాది గా అందరికీ సుపరిచితమైన వి.సాయిప్రసాద్ అనంతపురం అర్బన్, శింగనమల నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. స్వచ్ఛ రాజకీయాల కోసం పోటీకి సిద్ధమై సాదాసీదాగా ఆయన చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. వారసత్వ రాజకీయాలకు, ధనవంతుల రాజకీయాలకు స్వస్తి పలికి.. మీలో ఒక్కడిగా వుంటూ, నిత్యం సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై కృషి చేసే తనలాంటి సామాన్యుడికి అవకాశం ఇవ్వాలని... మైకు గుర్తుకు ఓటు వేసి మార్పుకు నాంది పలకాలని కోరుతున్నారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే, ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నారు.

# నందమూరి రామకృష్ణ బాబుకు ఘన స్వాగతం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూ పురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నంద మూరి బాలకృష్ణకు మద్దతుగా హిందూ పురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి హైదరాబాద్ నుంచి వస్తున్న బాలకృష్ణ సోదరుడు నందమూరి రామకృష్ణ బాబుకి కొడికొండ చెక్ పోస్ట్‌లో స్థానిక టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. నందమూరి రామకృష్ణ బాబు వెంట హైదరాబాద్ కి చెందిన వి.ఎస్ ప్రసాద్ ఉన్నారు. వీరికి పడుకుంట చెక్ పోస్ట్ లో టిడిపి నాయకులు కె చంద్రశేఖర్, రంగారెడ్డి, సోమశేఖర్, బేకరీ గంగాధర్, నందీశప్ప, శివ మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలవాలతో సత్కరించారు.

# ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్న ఉద్యోగులు

## - పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు - ఓటర్లకు సూచనలు సలహాలు ఇచ్చిన ఎన్నికల అధికారి వంశీకృష్ణ

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణ నందు మంగళవారం వివిధ శాఖల ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, అంగ న్వాడి కార్య కర్తలు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ముందస్తుగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండలాల వారీగా ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులు నందు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఎన్నికల అధికారి వంశీకృష్ణ పోలింగ్ కేంద్రాల వద్ద పలు సూచనలు సల హాలు ఇస్తూ వినియో గించుకోవడానికి ఉద్యోగులకు సుల భతరం చేశారు. రెవెన్యూ అధికారులు ఉద్యోగులకు ఫ్లిప్ స్లిప్పులు చేయడం జరిగింది. పోలింగ్ కేంద్రంలో తాగునీటిని సైతం ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద కదిరి డిఎస్పి శ్రీలక్ష్మి, పట్టణ సీఐ పుల్లయ్య ఎస్సై లు పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. నేడు కూడా ఓటు హక్కు వినియో గించుకునేందుకు అవకాశం ఉందని, ప్రతి ఒక్క ఉద్యోగి తమ ఓటు హక్కును వినియోగించుకోవా లని ఎన్నికల అధికారి వంశీకృష్ణ కోరారు.

